క్లుప్తంగా

ఆరోగ్యంతో ఆనందకర జీవితం



ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తిరుపతి కల్చరల్: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్య సమస్యలపై అవగాహనతో మెలుగుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆనందభరిత జీవితాలను సాగించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ తేనేపల్లి జనార్దన్, శ్వేతా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ ఏఆర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొర్లగుంట మెయిన్ రోడ్డులోని శ్రీపాదం రెసిడెన్సీలో ఇండియన మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 300 మందికి పైగా పేద ప్రజలకు, బీపీ, షుగర్ పరీక్షలు, కంటి, దంత పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతోపాటు వాటి నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శుభోదయం ఆసుపత్రి అధినేత డాక్టర్ దామోదరం, ఐఎంఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.రెడ్డెప్ప, డాక్టర్ పవన్, డాక్టర్ రంజిత్, విశ్రాంత డీఎస్పీ పి.పోతప్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రుయా వద్ద అన్నదానం

తిరుపతి కల్చరల్: హెల్ప్స్ సంస్థ అధినేత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. రుయా ఆసుపత్రి వద్ద రోగులు, వారి సహాయకులకు, శ్రీవారి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, కోటేశ్వర్‌రెడ్డి, నరేష్, సాయి పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో మెగా హెల్త్ క్యాంప్



మెడికల్ క్యాంపు ను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ సునందకుమార్‌రెడ్డి

తిరుపతి తుడా: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంపై బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి తెలిపారు. కొత్త జబ్బులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. మరొక డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి. ప్రసాద్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పీఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిత్యం వ్యాయామాలపై దృష్టి సారించాలని కోరారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ సృజన, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని పాల్గొన్నారు.

అచ్చ తెలుగు పదం.. అన్నమయ్య సొంతం

తిరుపతి కల్చరల్: జనబాహుళ్యంలోని అచ్చ తెలుగు పదాలు.. శ్రీతాళ్లపాక అన్నమయ్య సొంతమని, ఆ మేరకే ఆయన తిరుమల శ్రీవారిపై వేలాది సంకీర్తనలు రచించారని టీటీడీ శ్రీవేంకటేశ్వర కల్యాణోత్సవ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆచార్య చంద్రశేఖర్ తెలిపారు. అన్నమాచార్యుల 521వ వర్ధంతి సందర్భంగా అన్నమాచార్య కళామందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య చంద్రశేఖర్‌రెడ్డి అన్నమయ్య–భాషా సౌందర్యం అనే అంశంపై మాట్లాడారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు బుల్లెమ్మ బృందం ఆలపించిన సంకీర్తనల గానామృతం అలరింపజేసింది. విజయవాడకు చెందిన శ్రీనృత్య కళాంజలివారు ప్రదర్శించిన నృత్యాభినయం సభికులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, గుంటూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ నాగరాజ్యలక్ష్మి, హైదరాబాద్‌కు చెందిన సాహితీ వేత్త శంకర్ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- నేర రహిత నగరంగా తిరుపతి
- వలసల నివారణకు నగరంలో ఐటీ ఇండస్ట్రీ
- మరో ఐదేళ్లు అభివృద్ధికి సహకరించండి
- కోలావీధివాసులతో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



అభినయ్‌రెడ్డి మాస్క్‌లతో యువత ఉత్సాహం



కోలావీధి ఆత్మీయ సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి గజమాలతో సత్కారం

తిరుపతి సిటీ: తిరుపతిని కేవలం రెండేళ్లలోనే గతంలో ఏ పాలకుడూ చేయని విధంగా అభివృద్ధి చేశానని, రానున్న ఎన్నికలలో తనకు అండగా నిలబడి ఆశీర్వదించాలని వైఎస్‌ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆదివారం నగరంలోని కోలావీధిలో స్థానికులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గడప గడపకు కార్యక్రమంలో వచ్చిన వినతులను ఇప్పటికే పరిష్కరించామన్నారు. అలాగే క్రైమ్ పోలీస్‌స్టేషన్, రామచంద్ర పుష్కరిణి రోడ్డు విస్తరణ చేసి ఈ ప్రాంత వాసులకు ఉపయోగపడేలా చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఐఐటీ టెక్నాలజీతో రెండు అంతర్గత రోడ్లను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొచ్చామన్నారు. భారీ వర్షం పడినా నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకిపోవడం ఈ రోడ్ల ప్రత్యేకత అన్నారు. ఇలాంటి సరికొత్త టెక్నాలజీతో నగర రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. మెట్రో నగరాలతో పోటీపడేలా 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 8 ఫ్రీలెఫ్ట్‌లు, 7 స్లిప్‌వే రోడ్లు, ఇంటర్నల్ సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు కూడా నిర్మించి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. తిరుపతిని పారిశుధ్య విషయంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంచాలన్నదే తన లక్ష్యమని, తిరుమల స్థాయిలో పరిశుభ్రంగా ఉంచేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. యువత ఉన్నత విద్య చదివి ఉద్యోగాల కోసం బయట రాష్ట్రాలకు వలస వెళ్లకుండా తిరుపతికి ఐటీ ఇండస్ట్రీలు తీసుకురావడానికి ప్రణాళికలు రుపొందిస్తున్నామని, ఇందులో భాగంగా పలు మిడ్ సైజ్ ఐటీ కంపెనీలతో ఇప్పటికే చర్చలు జరిపామన్నారు. అంతేకాకుండా తిరుపతిని నేర రహిత నగరంగా మార్చడానికి ఆధునిక పరిజ్ఞానంతో ఐఓటీ, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి 4000 సీసీ కెమెరాలతో పటిష్టమైన భద్రత కోసం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, మరో ఐదేళ్ల అందరికీ సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. స్టేట్ ఖాదీ అండ్ విలేజ్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ దుద్దేల బాబు, బొమ్మగుంట రవి, తండ్లం మోహన్ యాదవ్, దాము, రుయా వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్ రాయల్, పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

అవకాశం ఇవ్వండి మీలో ఒకడిగా శ్రమిస్తూ తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం సాయంత్రం 33వ డివిజన్ స్కావెంజర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తిరుపతిని మరింత అభివృద్ధి పథంలో నడపాలంటే అందరి అండ తనకు ఉండాలన్నారు. కూటమి అభ్యర్థికి తిరుపతి నగరం ఏమీ తెలియదన్నారు. రానున్న ఎన్నికల్లో కులవ్యవస్థను దాటి తనను ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మద్దతునివ్వాలని అభ్యర్థించారు. వార్డు సెక్రటరీ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మద్దాలి శేఖర్ రాయల్, కార్పొరేటర్ దూది శివకుమారి, జయచంద్రారెడ్డి, శివాడి కుమార్, విజయలక్ష్మి, పుష్ప, పద్మజ, నందగోపాల్, సుబ్బరాజు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

తిరుపతి నగర ముఖచిత్రాన్ని మార్చానని, మరింత అభివృద్ధి కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని తిరుపతి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆదివారం రాత్రి స్థానిక శెట్టిపల్లెవాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. శెట్టిపల్లె వైఎస్ ఆర్ సీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





మహిళలతో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, శెట్టిపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశానికి హాజరైన స్థానిక ప్రజలు

బాబుపై మరోమారు ప్రజాగ్రహం తప్పదు



కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన

- ఆయన అమావాస్య చంద్రుడే... ప్రజలు విశ్వసించరు
- టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



చిన్నారిని ఎత్తుకుని ఆప్యాయంగా ముద్దుచేస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి సిటీ: చంద్రబాబును ప్రజల విశ్వసించరని, ఆయన మరో మారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి విమర్శించారు. ఆదివారం సాయంత్రం స్థానిక 16వార్డులో మేయర్ డాక్టర్ శిరీషతో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పటికీ అమావాస్య చంద్రుడేనని, ప్రజలకు అవసరమైన పౌర్ణమి చంద్రుడు కాలేడన్నారు. ప్రసార మాధ్యమాల్లో, ఆయన అనుకూల పత్రికలలో నిండు చంద్రుడిలా ప్రచారం చేసుకున్నంత మాత్రాన ప్రజలు విశ్వసించరన్నారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అనే చందంగా ఆయన పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు ముఠాకు వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, అధికారులన్నా ఈర్ష్య, అసూయ అని తెలిపారు. ఓటమి ఆయనకు స్పష్టంగా కనబడుతోందని, అందుకు అధికారులపై సైతం ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నారని దుయ్యబట్టారు. తన అబద్ధపు మాటలు, కుళ్లు, కుతంత్రాలను ప్రజలు విశ్వసించలేదని, జనంలోకి వెళ్లి తాను ఏంచేస్తాడో చెప్పలేని దుస్థితికి ఆయన పరిస్థితి చేరిందన్నారు. ఆయనకు ఎలాగూ ఓడిపోతామని తెలిసి వీర డాంబికాలు పలుకుతున్నారని విమర్శించారు. అనంతరం జరిగిన ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మోహన్‌కృష్ణ యాదవ్, పార్టీ నాయకులు నీలం బాలాజీ, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, కోటూరు ఆంజనేయులు, మునిరామిరెడ్డి, ఆమోస్ బాబు, అమరనాథ్‌రెడ్డి, ఉదయగిరి రమేష్, హరికృష్ణ, హరి, నారాయణ, ఎర్రబ్బ, భరత్, సోము, చెర్రి, సద్దాబాబు యాదవ్, పెరుగు బాబు యాదవ్, తాళ్లూరు ప్రసాద్, జెల్లి తులసీ యాదవ్, బొగ్గుల వెంకటేష్, గీతా యాదవ్ పాల్గొన్నారు.



16వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్‌ఆర్ సీపీ శ్రేణులు

ప్రజల ఆరోగ్యానికి కట్టుబడిన ప్రభుత్వం



రష్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి తుడా: ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్సీ, రష్ ఆసుపత్రి అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం రష్ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా అనారోగ్య సమస్యను గుర్తించినప్పుడు వెంటనే అవసరమైన వైద్యాన్ని తీసుకోవడాన్ని ఎవరు విస్మరించవద్దని కోరారు. రోగులకు సేవలు అందిస్తున్న వైద్యులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ కృష్ణకాంత్, డాక్టర్ గౌరీ, డాక్టర్ లీలావతి, డాక్టర్ రవిశంకర్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ బాబు, కరీం, రోజా, రేష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాలు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తిరుపతిలోని రుయా ఆసుపత్రి స్విమ్స్ ఇతర ప్రైవేటు ఆసుపత్రులలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీ మెడికల్ కళాశాలలో మన ఆరోగ్యం మన హక్కు అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఐఎంఏ ఆధ్వర్యంలో...

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొర్లగుంటలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ వెంకటరమణ, ట్రెజరర్ డాక్టర్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యం సుసంపన్నం

తిరుపతి కల్చరల్: భారతీయ భాషల్లో తెలుగు సాహిత్యం సుసంపన్నమైందని, మన పూర్వీకులు అందించిన ఈ సాహిత్య సంపదను భావితరాలకు అందించాని ప్రముఖ సాహిత్యకారుడు ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి తెలిపారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉగాది కథల పోటీల బహుమతి ప్రదాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రధాన వక్త, సాహితీ విమర్శకుడు ఆచార్య మేడిపల్లి రవి కుమార్ మాట్లాడుతూ ప్రథమ బహుమతి గూటికి చేరిన పక్షులు కథ రాసిన లక్ష్మీ గాయత్రి, ద్వితీయ బహుమతి డాక్టర్ ఎం.సుగుణ రావు, తృతీయ బహుమతిగా నీలకంఠంకు 5, 4, 3 వేల రూపాయలు చొప్పున బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పది మంది కవుల కథలకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి, టెంకాలయ దామోదరం, సాకం నాగరాజు, తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ ఆర్‌వీ సురేష్‌కుమార్, షేక్ నసీమ్, డాక్టర్ కృష్ణవేణి, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, సుభద్ర, పేరూరు బాలసుబ్రమణ్యం, ముంగర శశిధర్‌రాజు పాల్గొన్నారు.



ఉగాది కథల పోటీల విజేతలను బహుమతులతో సత్కరిస్తున్న అతిథులు

రచయితల సంఘం ఉగాది కవి సమ్మేళనం



మాట్లాడుతున్న మన్నవ గంగాధర్ ప్రసాద్

తిరుపతి కల్చరల్: తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం యూత్ హాస్టల్లో ఉగాది కవి సమ్మేళనం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిధిలోని 40 మంది కవులు తమ స్వీయ కవితలను వినిపించి శ్రోతలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాహితీ వేత్త సాకం నాగరాజు, విశిష్ట అతిథిగా డాక్టర్ వి.కృష్ణవేణి, ఆచార్య గార్లపాటి దామోదరం నాయుడు, మన్నవ గంగాధర ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఉగాది ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. శతావధాని ఆముదాల మురళి కవితలపై సమీక్ష చేశారు. కవులు మాలేపట్టు పురుషోత్తమాచారి, సురేంద్ర రొద్ద, ఆకుల మల్లేశ్వరరావు, పేరూరు బాలసుబ్రమణ్యం, సుభద్ర, కడివేటి మునిరత్నం, మునస్వామి, వారణాసి వెంకటసుబ్రమణ్యం, షాజహాన్, సూర్య ప్రకాష్, యామిని, మన్నవ గంగాధర ప్రసాద్, కలువగుంట రామమూర్తి, మురళీధర్‌రాజు, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, యువశ్రీ మురళి, నడ్డినారాయణ, కొఠారి వెంకటరత్నం, శాంతకుమారి, గోపాల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

జాతీయ పోటీల్లో ప్రతిభ చాటిన గోపిక



గోపికను అభినందిస్తున్న నిర్వాహకులు

తిరుపతి తుడా: ఇటీవల ఆగ్రాలో నిర్వహించిన జాతీయ లాక్రోస్ పోటీలలో రాష్ట్రం తరఫున తిరుపతి మాధవనగర్‌కు చెందిన చింతమాను గోపిక ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. సందర్భంగా తిరుపతిలోని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన గోపికను ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరోళ్ల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్న రవికుమార్ మాట్లాడుతూ లాక్రోస్ పోటీలలో తిరుపతికి చెందిన గోపిక జాతీయస్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన కోరారు. అంతర్జాతీయ లాక్రోస్ పోటీల్లో పాల్గొనేందుకు గోపికకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సంఘం ప్రతినిధులు పెట్లూరి నరసయ్య, కొమర్ల గురుస్వామి, రెడ్డప్ప, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ధరణికోట లక్ష్మయ్య, చంద్రబాబు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అన్నను ఆశీర్వదించండి... అండగా ఉంటాం

- అభివృద్ధికి చిరునామాగా నిలుస్తాం..
- రణధీర్‌పురం పంచాయతీ పరిధిలో ప్రచారంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మే 13వ తేదీ జరగనున్న పోలింగ్‌లో తమ అన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని... తప్పకుండా తమ కుటుంబం అందరికీ అండగా నిలుస్తుందని.... అభివృద్ధికి అడ్రస్‌గా మారుతామని... పేదోళ్లకు తోడుగా నడుస్తామంటూ వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి స్థానిక ప్రజలకు వెల్లడించారు. ఆదివారం ఆయన రణధీర్‌పురం పంచాయితీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తమ తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన అంశాలను తెలియజేశారు. స్థానిక సర్పంచ్ లీలావతి, పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ వెంట రాగా హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. అదేబాటలో తన సోదరుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నడుస్తారని వివరించారు. ప్రతి గడపలోనూ ఆయనకు స్థానిక ప్రజలు హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనాలు తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి తమ తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా ఉన్నారని... ఆయన బిడ్డ మోహిత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. పేదల అభివృద్ధికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధికి అండగా ఉంటామని ప్రజలు తమ మనస్సులోని మాటను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరి కంటే ముందుగా వచ్చి అండగా నిలిచే మనస్సు కలిగిన వ్యక్తి మోహిత్‌రెడ్డిగా పేర్కొన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అతి పెద్ద మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్‌ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, గుండ్రాజు శివశంకర్‌రాజు, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, రజాక్, మహ్మద్ కాసీమ్, రమేష్, వార్డు సభ్యులు సతీష్, మురళి, సురేంద్ర, భాస్కర్, సోమశేఖర్‌రెడ్డి, కుమారి, ధనమ్మ, మురుగ, సుధాయాదవ్ పాల్గొన్నారు.

పవిత్రతకు ప్రతీక రంజాన్



చిన్నగొట్టిగల్లులో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



దీన్‌దార్లపల్లెలో ముస్లిం పెద్దలతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: పవిత్రమైన రంజాన్ పండుగ పవిత్రతకు ప్రతీక అని వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలంలోని మసీదుల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరయ్యారు. ముస్లింలను కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అల్లా దయతో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటువుతుందన్నారు. ఉపవాస దీక్ష ముగిసే రాత్రి సమయంలో ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొదించడంతో పాటు, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందన్నారు. కఠినమైన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు నమస్కారాలు తెలిపారు. ముస్లిం పెద్దలు సూరజ్ (మస్తాన్), ఖదీర్‌అహ్మద్, అక్బర్, ఇర్షాద్, షాబాద్ తదితరులు పాల్గొన్నారు.

మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి



కొటాల అరుంధతివాడలో ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి తదితరులు



మధురెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి లక్ష్మికి స్వాగతం పలుకుతున్న తిరుచానూరు యువత

- మీ అందరి చేత శభాష్ అనిపించుకునేలా పనిచేస్తాడు..
- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి

చంద్రగిరి: 'గత పదేళ్లు ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని చంద్రగిరి ప్రజలు ఆదరించారు. ఆయన కూడా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని భయంతో ఎవ్వరికీ హాని తలపెట్టకుండా అందరికీ మంచి చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ అండగా నిలిచారు. ఆ తండ్రికి తగ్గ తనయునిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందరికీ సేవ చేయడానికి ముందుకు వచ్చాడు.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ అందరి చేత శభాష్ అనిపించుకునేలా పనిచేస్తాడు' అంటూ చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కొటాల పంచాయతీలో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గంగులమ్మ మునికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం కొటాల, కొటాల దళితవాడ, అరుంధతీవాడ గ్రామాలలో తన సోదరి చెవిరెడ్డి మంజులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ దేవతలకు పూజ చేసిన ఆమె తన బిడ్డకు ప్రజల ఆశీస్సులతో పాటు ప్రజల దీవెనలు కలిగేలా చూడాలని ప్రార్థించారు. ఆ తర్వాత ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కరపత్రాలు అందిస్తూ అభ్యర్థించారు. చెవిరెడ్డి చేసిన సాయం, జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారంతా మోహిత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామంలోని మహిళలు స్వచ్ఛందంగా ఆమె వెంట నడుస్తూ మోహిత్‌రెడ్డి విజయానికి తమ మద్దతు తెలియజేశారు. కులం, మతం, పార్టీ అన్న తేడాలు లేకుండా అందరికీ మంచి చేసిన చెవిరెడ్డి బిడ్డను తమ కుటుంబ సభ్యునిగా భావించి తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ గ్రామంలో అభివృద్ధి పనులు, సంక్షేమం జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డి తప్పక విజయం సాధిస్తారని, అందుకు తమవంతు బాధ్యతగా తాము కూడా ప్రచారంలో పాల్గొంటామని కొంత మంది యువకులు చెవిరెడ్డి లక్ష్మి వెంట నడవడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, డివిజన్ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, ఎంపీటీసీ మధుమురళి నాయుడు, అగరాల సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మట్టా మధుసూదన్‌రెడ్డి, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు విరుపాక్షి ప్రసాద్‌రెడ్డి, నాయకులు దాసరి రమేష్ రెడ్డి, మేడసాని ప్రవీణ్, ధర్మారెడ్డి, ప్రవీణ్, పర్వత రెడ్డి, మదన్, చంద్రబాబు తదితరులులు పాల్గొన్నారు.

తిరుచానూరులో అపూర్వ ఆదరణ

చంద్రగిరి: చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని గడప గడపలో వేడుకున్న చెవిరెడ్డి లక్ష్మికి స్థానిక ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుచానూరు పంచాయతీలో 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంను ఆదివారం సాయంత్రం సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చెవిరెడ్డి లక్ష్మి నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని గెలిపించాలని కర పత్రాలు అందిస్తూ అభ్యర్థించారు. తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆశీస్సులు, మీ అందరి దీవెనలతో తన బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులను కొనసాగిస్తారని చెవిరెడ్డి లక్ష్మి విన్నవించారు.



ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అవకాశం కల్పించాలంటూ వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ఆత్మీయత.. అభిమానం..

తిరుచానూరు పంచాయతీలో చెవిరెడ్డి కుటుంబం మీదున్న అభిమానం.. ఆత్మీయతతో సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధురెడ్డి ఆధ్వర్యంలో స్థానిక యువకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటా హారతులతో ఆహ్వానించి ఆదరించారు. చెవిరెడ్డి కుటుంబానికి తమ మద్దతు తెలియజేశారు. పలువురు మహిళలు జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచి చెవిరెడ్డి చేసిన సాయం ఎన్నటికీ మరువలేమని స్పష్టం చేశారు. ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్ రెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొటాల పంచాయతీలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



మోహిత్ రెడ్డిని గెలిపించాలంటూ వృద్ధుడిని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



తిరుచానూరు పంచాయతీలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి ప్రచారం

క్లుప్తంగా

వేలం పాటపై వదంతులు నమ్మొద్దు

చంద్రగిరి: గ్రామ పంచాయతీ వేలం పాటపై వచ్చే వదంతులు ప్రజలు నమ్మొద్దని చంద్రగిరి సర్పంచ్ ముదికుప్పం రూప, ఈఓ మహేశ్వరయ్య ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. చంద్రగిరి గ్రామ పంచాయతీ ఆదాయమిచ్చే వారపు సంత, ప్రైవేటు బస్టాండ్, జంతు వధశాల రుసుము వసూలు చేయడానికి జరగాల్సిన వేలం పాటను ఎన్నికల కోడ్ దృష్ట్యా వాయిదా వేశామన్నారు. ఆదాయ వనరుల రుసుము వసూలు చేయడానికి నిర్వహించే వేలం పాటకు అనుమతులు కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించామన్నారు. అనుమతులు వచ్చే వరకు వారపు సంతతో పాటు ఇతర ఆదాయ వనరులను పంచాయతీ వసూలు చేయడం లేదని, అయితే వాటిని ఉచితం చేసినట్లు ఎలాంటి పంచాయతీ తీర్మానం, ప్రతిపాదనలు గానీ లేవని స్పష్టం చేశారు. ఈ విషయంపై వస్తున్న వదంతులు ప్రజలు, వ్యాపారస్తులు నమ్మొద్దంటూ ఆ ప్రకటనలో కోరారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్



రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజగోపాల్

పాకాల: పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆదివారం సీఐ రాజగోపాల్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాలతో కౌన్సెలింగ్ చేపట్టారు. రౌడీషీటర్లు అందరూ అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ బాబు, ఎస్ఐ–2 ఇజాక్‌బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్టర్ నారాయణాద్రిలో మెగా హెల్త్ క్యాంప్



మెడికల్ క్యాంపు ను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ సునందకుమార్‌రెడ్డి

తిరుపతి తుడా: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంపై బాధ్యతగా జాగ్రత్తలు తీసుకోవాలని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సునంద కుమార్‌రెడ్డి తెలిపారు. కొత్త జబ్బులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. మరొక డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి. ప్రసాద్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పీఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, నిత్యం వ్యాయామాలపై దృష్టి సారించాలని కోరారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్ సృజన, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

తిరుపతి రూరల్ : నాయుడుపేట–పూతలపట్టు రహదారికి సమీపంలోని అవిలాల చెరువులో గుర్తు తెలియని వ్యక్తి (47) ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. సదరు వ్యక్తి సుమారు ఆరు రోజుల క్రితం ఉరేసుకోవడంతో మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల మార్చురీకి తరలించినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

నిర్భయంగా ఓటు వేయండి



కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ రామయ్య, తహసీల్దార్ మారుతి

చంద్రగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా నిర్భయంగా ఓటు వేసేందుకు తామంతా వారి వెంట ఉండేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్య అన్నారు. ఎన్నికల దృష్ట్యా ఓటర్లను చైతన్యవంతం చేయడానికి ఆదివారం తహసీల్దార్ మారుతితో కలసి ఆదివారం ఆయన మండల పరిధిలోని తొండవాడ, వెంకటంపేట, చంద్రగిరి పట్టణ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో సాయుధ బలగాలతో కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు–2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తూ కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించినట్లు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఓటర్లకు ఎటువంటి భయాందోళనలు అవసరం లేదని, ఎటువంటి తాయిలాలకు లొంగకుండా ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎస్ఐ అనిత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నాయి.

తెలుగు సాహిత్యం సుసంపన్నం



ఉగాది కథల పోటీల విజేతలను బహుమతులతో సత్కరిస్తున్న అతిథులు

తిరుపతి కల్చరల్: భారతీయ భాషల్లో తెలుగు సాహిత్యం సుసంపన్నమైందని, మన పూర్వీకులు అందించిన ఈ సాహిత్య సంపదను భావితరాలకు అందించాని ప్రముఖ సాహిత్యకారుడు ఆచార్య కిరణ్ క్రాంత్ చౌదరి తెలిపారు. యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉగాది కథల పోటీల బహుమతి ప్రదాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రధాన వక్త, సాహితీ విమర్శకుడు ఆచార్య మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రథమ బహుమతి గూటికి చేరిన పక్షులు కథ రాసిన లక్ష్మీ గాయత్రి, ద్వితీయ బహుమతి డాక్టర్ ఎం.సుగుణరావు, తృతీయ బహుమతిగా నీలకంఠంకు 5, 4, 3 వేల రూపాయలు చొప్పున బహుమతులు ప్రదానం చేశారు. అలాగే పది మంది కవుల కథలకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి, టెంకాలయ దామోదరం, సాకం నాగరాజు, తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ ఆర్వీ సురేష్‌కుమార్, షేక్ నసీమ్, డాక్టర్ కృష్ణవేణి, శతావధాని ఆముదాల మురళి, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, సుభద్ర, పేరూరు బాలసుబ్రమణ్యం, ముంగర శౌరిరాజు పాల్గొన్నారు.

రుయా వద్ద అన్నదానం



అన్నదానం చేస్తున్న శంకర్ యాదవ్

తిరుపతి కల్చరల్: హెడ్స్ సంస్థ అధినేత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు అన్నదానం చేశారు. రుయా ఆసుపత్రి వద్ద రోగులు, వారి సహాయకులకు, శ్రీవారి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, కోటేశ్వర్‌రెడ్డి, నరేష్, సాయి పాల్గొన్నారు.

అన్నను ఆశీర్వదించండి... అండగా ఉంటాం



ఇంటింటికీ వెళ్లి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

- అభివృద్ధికి చిరునామాగా నిలుస్తాం..
- రణధీర్‌పురం పంచాయతీ పరిధిలో ప్రచారంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మే 13వ తేదీ జరగనున్న పోలింగ్‌లో తమ అన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని... తప్పకుండా తమ కుటుంబం అందరికీ అండగా నిలుస్తుందని.... అభివృద్ధికి అడ్రస్‌గా మారుతామని... పేదోళ్లకు తోడుగా నడుస్తామంటూ వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి స్థానిక ప్రజలకు వెల్లడించారు. ఆదివారం ఆయన రణధీర్ పురం పంచాయితీ పరిధిలో ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తమ తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన అంశాలను తెలియజేశారు. స్థానిక సర్పంచ్ లీలావతి, పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీనారాయణ వెంట రాగా హర్షిత్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. అదేబాటలో తన సొదరుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నడుస్తారని వివరించారు. ప్రతి గడపలోనూ ఆయనకు స్థానిక ప్రజలు హారతులు పట్టి పూలవర్షం కురిపిస్తూ నీరాజనాలు తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి తమ తండ్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా ఉన్నారని... ఆయన బిడ్డ మోహిత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరారు. పేదల అభివృద్ధికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన అభివృద్ధికి అండగా ఉంటామని ప్రజలు తమ మనస్సులోని మాటను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరి కంటే ముందుగా వచ్చి అండగా నిలిచే మనస్సు కలిగిన వ్యక్తి మోహిత్‌రెడ్డిగా పేర్కొన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అతి పెద్ద మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రణధీర్‌పురం, సప్తగిరినగర్, తిరుమలనగర్ పంచాయతీల ఇన్‌చార్జ్‌లు లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, గుండ్రాజు శివశంకర్‌రాజు, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, రజాక్, మహ్మద్ కాసీమ్, రమేష్, వార్డు సభ్యులు సతీష్, మురళి, సురేంద్ర, భాస్కర్, సోమశేఖర్‌రెడ్డి, కుమారి, ధనమ్మ, మురుగ, సుధా యాదవ్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భరత నాట్యం, జానపద నృత్యాలతో అలరిస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన భరతనాట్యం, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లికి చెందిన కళాతరంగిణి సంస్థకు చెందిన కళా బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనాట్యం, జానపద నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా వివిధ పాటలకు కళాకారులు మస్తాన్, గగన, లహరి, భరత్, అక్షిత, జీవిత, చిత్ర, వర్షిత, మధుశ్రీ, పావని, మమత, సారీష్, అనూప్, రేయాన్, మహీధర్, ఈక్షిత్, చందు, నీతూ, భానుశ్రీ, గోపి, దాము నాగరాజుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో కళాకారులు చూడచక్కని నృత్యం ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో వారిని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులతోపాటు డ్యాన్స్ మాస్టర్ రాజేష్ బాబులను ఏట ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.